


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,21 జూన్ 2025

8 పేజీలు


# ఆసనం,శ్వాస ప్రక్రియ,ధ్యానం
# మూడు కలగలసిన గొప్ప సాధన యోగా

- యోగా సాధనను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి నరేంద్ర మోదీ
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి -ఎమ్మెల్సీ సోము వీర్రాజు





**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఆసనం,శ్వాస ప్రక్రియ, ధ్యానం మూడు కలిపి యోగాలో ఉండడం మంచి విషయమని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. శుక్రవారంగోదావరి మహాపుష్కరవనం దివాన్ చెరువు వద్ద అటవీశాఖ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యోగాంధ్ర సాధన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా పై ఒక రోజుకే పరిమితంకాకుండా,ప్రభుత్వం ప్రతిరోజు ప్రతిఒక్కరికి అవగాహన కల్పిస్తోందని,మనందరి జీవితాల్లో యోగఒకభాగమై ఉండాలని తెలిపారు. ప్రతి డిపార్ట్మెంటు,వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతి నిధులు, నాయకులు యోగ ప్రాక్టీషనర్లు, కొత్తగా యోగాపై అవగాహన కల్పించుకునే ఉత్సాహంతో నమోదు చేసుకు న్న ప్రజలు, యోగపై అవగా హన కల్పించడం జరిగింది అన్నారు. ఒకనెలపాటు ఇంటర్నేషనల్ యోగా దినోత్సవం క్యాంపెయిన్ ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రమంతా రెండు కోట్ల మంది ప్రజలకు యోగపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. యోగా శిక్షణ ద్వారా అందరూ మంచి ఫలితాలు సాధించి అర్హ త పొందాలన్నారు. ప్రతి ఒక్క రూ యోగా చేస్తే ప్రశాంతంగా బ్యాలెన్స్‌గా ఆరోగ్యంగా ఉం టారని కావున అందరూ యోగాని తప్పనిసరిగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం ప్రజల్లోకి విస్తృతంగా జిల్లా, నియోజకవర్గం,మున్సిపా లిటీల్లో, మండల, గ్రామ, సచివాలయాల పరిధిలో వేడుకగా యోగాసాధన కార్యక్రమం నిర్వహించడం కోసం ప్రత్యేక అధికారులు, ఇతర క్షేత్ర స్థాయి అధికారుల ను, అన్నీ ప్రభుత్వ, ప్రవేటు విద్యా సంస్థలను సిద్ధం చేశామన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రజలందరికీ మంచి ఆక్సిజన్ ఇవ్వాలి అనే ఉద్దేశంతో గతంలో రాష్ట్రాల్లో కొన్ని జిల్లాలను ఎంపిక చేసి 2014వ సంవత్సరంలో ఐదుకోట్ల రూపాయలతో అటుకుశాఖలో గోదావరిపుష్కరవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పుష్కరవనంలో మంచి ఆక్సిజన్ ఇచ్చే మొక్కలను పెంచుతూ పుష్కరవనంలో ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ప్రధాన మంత్రి మోడీ ప్రజలందరూ ఆరోగ్యంగా, శాంతియుతంగా ఉండాలని యోగపై ప్రతి ఒక్కరూ అవగా హన కల్పించుకోని,

- తరువాయి 2లో..



# శానిపల్లంక వద్ద రైల్వేలైన్‌ను పరిశీలించిన ఎంపీ హరీష్ బాలయోగి

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అయినవిల్లి మండలం శానిపల్లంక వద్ద కోనసీమ రైల్వే లైన్ కోసం జరిగిన పనులను అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తో కలిసి పరిశీలించారు. రైల్వేలైన్‌లో భూములు ఉన్న రైతులతో సమావేశమయ్యారు. బాధిత రైతులకు న్యాయం చేసి రైల్వే లైన్ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. రైల్వే లైన్ కోసం కోనసీమలో ఉన్న నదులలో దాదాపుగా పిల్లర్స్ పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయని తెలిపారు. వీటిపై నిర్మించే సూపర్ స్ట్రక్షర్ నిర్మాణానికి రైల్వేశాఖ టెండర్ పిలిచిందని, కాంట్రాక్టు అవార్డు కూడా ఖరారు అయ్యిందని చెప్పారు. ఈపనులు చేసేందుకు ఉన్నఅడ్డంకులు తొలగించేందుకు దృష్టి సారించా మని హరీష్ వివరించారు. భూ సేకరణకు ఉన్న అడ్డంకులను ప్రక్రియ కూడా పూర్తిచేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

- తరువాయి 2లో..



# యువత పోరుకు సిద్ధం
## – మాజీ ఎమ్మెల్యే సత్తి

**అనపర్తి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం, విద్యార్థులను, యువతను, నిరుద్యోగులను మోసంచేస్తుందని,వారిని నిర్లక్ష్యం చేస్తుందని వారందరికీ అండగా నిలిచి, వారికి న్యాయం జరిగేవరకు పోరాటం చేసేందుకు వైఎస్ఆర్సిపి సిద్ధంగా ఉందనిఅనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిరసనగా జూన్ 23న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద భారీ యువజన ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చెల్లించవలసిన మెస్, ట్యూషన్, హాస్టల్ ఫీజులచెల్లింపులు పూర్తిగా నిలిచిపోయాయని, ప్రభుత్వం నుంచి నిధులు రాలేదని కాలేజీ యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుందని, తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని,నిరుద్యోగ భృతి కింద

- తరువాయి 2లో..

# జిల్లాలో ప్రతినెల మూడో శనివారం
# "స్వచ్ఛ ఆంధ్ర–స్వేచ్ఛ దివాస్"

- కార్యక్రమం ప్రణాళిక ప్రకారం చేపట్టాలి
- "నీరు మీరు" అనే ప్రత్యేక అంశంతో ఈ జూన్ నెల స్వచ్ఛ కార్యక్రమాలు అమలు
- కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వేచ్ఛ దివాస్ కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వేచ్ఛ దివాస్ కార్యక్రమం అమలుపై శుక్రవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్

- తరువాయి 2లో..

# నేడే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం మెగా యోగాడే



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ పట్టణం నూకాలమ్మ టెంపుల్ నుంచి మూడు లైట్లు జంక్షన్ మీదుగా దేవాదాయశాఖ కార్యాలయం వరకు 3 వేల మందితో ఉదయం 6.30 గంటల నుండి 8.00 గంటల వరకు పెద్దఎత్తునయోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా ఈనెల21న3 వేల మందితో ఉదయం 6.30గంటల నుండి 8.00 గంటల వరకు కాకినాడ నూకాలమ్మ టెంపుల్ నుండి మూడు లైట్లు జంక్షన్ మీదుగా దేవాదాయ శాఖ కార్యాలయం వరకు మెగా యోగా దేకార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద న్నారు. మెగా యోగడే నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లుపూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జూన్ 20 శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 21వ తేదీ ఉదయం 9.00గంటల వరకుఈ రోడ్డులో ట్రాఫిక్‌ను నిలుపుదలచేయడం

- తరువాయి 2లో..

# జిల్లాలో ప్రతినెల మూడో శనివారం “స్వచ్ఛ ఆంధ్ర-స్వేచ్ఛ దివాస్”

మొదటిపేజీ తరువాయి

సగిలి అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. స్వచ్ఛకాకినాడ జిల్లా రూపొందించడంలో తీసుకోవాల్సిన చర్యలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు ఒక అంశాన్ని ఎంచుకుని ఈస్వచ్ఛ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగాచేపడుతుందన్నారు.“నీరు మీరు” అనే ప్రత్యేక అంశంతో ఈజూన్ నెల స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి కుంటలు శుభ్రం చేయడం, చెరువులను శుభ్రపరచడం, చెత్త కుప్పలు తొలగింపు, మురికి కాలువలు ప్రక్షాళన, ప్రజా మరుగుదొడ్లు శుభ్రం చేయడం, ప్రధాన రహదారుల, కూడలి ప్రదేశాల్లోని శుభ్రంచేయడం ఇతర పారిశుధ్య కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ర్యాలీలు, ప్రతిజ్ఞలు చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలిపారు.

ఈ స్వచ్ఛ ఆంధ్ర –స్వేచ్ఛ దివాస్ కార్యక్రమం ద్వారా స్వచ్ఛత ప్రాధాన్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలను భాగస్వాములను చేయాలని ఆయన తెలిపారు. ఈ స్వచ్ఛత కార్యక్రమం ద్వారా నూరు శాతం శుభ్రం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే ఈ స్వేచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివాస్కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయ ఆవరణం, ఇతర ప్రదేశాలను శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, డీఈఓ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న వీఆర్ఏ మౌళి

**జగ్గంపేట,మేజర్న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామ రెవెన్యూ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న పిట్టా వెంకట మౌళి కాకినాడ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జూన్ 20వ తేదీ శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా కాకినాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏ మౌళిని కాకినాడ జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు నిడమర్తి సురేష్, జగ్గంపేట తాసిల్దార్ కార్యాలయ అధికారులు, మండల వీఆర్ఏలు శుభాకాంక్షలు తెలిపారు.

## జగ్గంపేట భాష్యం స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

జగ్గంపేట, మేజర్న్యూస్ : గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు జగ్గంపేట రావులమ్మ నగర్లోని గల భాష్యం పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండు రోజులుగా భాష్యం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో యోగ నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజు యోగ సాధన చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుం దన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగమవ్వాలన్నారు. ప్రతిరోజు యోగ చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. శనివారం కూడా ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రవినాగ్ విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ డే

**ఆలమూరు, మేజర్న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దేను తాహసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఇన్చార్జ్ డివిల్పిఒ ఎంపీడీవో ఏ.రాజు మాట్లాడుతూ శాఖల్లో అతి ముఖ్యమైనది రెవెన్యూ శాఖ అన్నారు. దీని పరిధిలోని మిగిలిన అన్ని శాఖలు మిళితమై ఉంటాయని ఆయన వివరించారు.

అలాగే తాహసిల్దార్ ప్రకాష్ బాబు మాట్లాడుతూ థామస్ మనో అనే ఆంగ్లేయుడు మన దేశంలో మొట్ట మొదటగా ఈ రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అప్పటినుంచి ఈ వ్యవస్థ ప్రభుత్వానికి రైతులకు వారధిగా పనిచేస్తూ వస్తుందన్నారు. అలాగే పలువురు వక్తలు రెవిన్యూ వ్యవస్థపై మాట్లాడారు. అనంతరం పదవీ విరమణ చేసిన పలువురు రెవెన్యూ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూ సర్వే డీటీ మంగారావు, మండల సర్వేయర్ ప్రభావతి, ఆర్ఐ రామాయమ్మ, బి గుమస్తా సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలతో అనేక లాభలు

**జగ్గంపేట,మేజర్న్యూస్ :** భూసార పరీక్షలను రైతులు తప్పకుండ చేయించుకోవాలని ఇఫ్కో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మేనేజర్ గుంటక శ్యామ్ ప్రసాద్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని కాట్రావులపల్లి గ్రామ పొలాల్లో భూసార పరీక్షల మీద అవగాహనా కార్యక్రమం నిర్వహించి , మట్టి నమూనాలను సేకరించారు. భూసార యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ పై అవగాహన పెంచుకొని తగు పద్ధతులను పాటించాలని, పంట అనంతరం నేలను కాలిగా ఉంచకుండా పచ్చి రొట్ట పెంచడం ద్వారా భూసారం పెరిగి నాణ్యమైన దిగుబడులు పొందవచ్చన్నారు. అలాగే కేంద్రం ప్రభుత్వం సహకారంతో ఇఫ్కో ప్రవేశపెట్టిన నానో ఎరువులను కూడా రైతులు అలవాటు చేసుకోవాలని, నానో యూరియా మరియు నానో డి.ఏ.పి లతో పాటు నానో జింక్ మరియు నానో కాపర్ అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

# బూటకపు ఎన్కౌంటర్లను తక్షణమే ఆపాలి

– సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి చంద్రన్న

**రంపచోడవరం,మేజర్న్యూస్ :** ఆదివాసీలు, మావోయిస్టులపై జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లను తక్షణమే ఆపాలని, అన్ని ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి చంద్రన్న శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మధ్య భారత్లోని ఛత్తీస్గఢ్లో ఆపరేషన్ కగార్ మొదలై నేడు ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి పాకిందన్నారు.అరెస్టుచేసి చిత్రహింసలకుగురిచేసి తరువాత ఎన్కౌంటర్ పేరిట బూటకపు ఎన్కౌంటర్లతో మావోయిస్టులు, ఆదివాసీలను చంపివేస్తున్నారని ఆయన ఆరోపించారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దుశ్చర్యలను దేశంలోని మేధావులు, ప్రజాస్వామ్యవాదులు,ఉద్యమకారులు,ప్రజలు ఖండిస్తున్నారన్నారు. దీనిని ఏమాత్రంపరిగణలోకి తీసుకోకుండా దేశంలోని పౌరులపై సైన్యంతో దాడులకు తెగబడుతూయుద్ధం చేయ డాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్రకమిటీ ఖండిస్తుందన్నారు. నక్సలిజాన్ని సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యగా పరిగణించడం సరైన చర్య కాదన్నారు. అడవులలోని ఆదివాసి గూడెలలో నిక్షిప్తమై ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ, మరోవైపు దశాబ్దాలు తరబడ పేరుకు పోయిన ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ఉన్నందువల్లే దేశంలో ప్రజాఉద్యమాలు,ఆదివాసీఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయనేది వాస్తవమన్నారు.ఈవాస్తవాలను పరిగణలోకి తీసుకుని కాల్పుల విరమణ ప్రకటించితక్షణమే కగార్ను నిలిపివేయాల న్నారు. ఆదివాసీలపై జరుగుతున్న మారణకాండను ఆపాలని మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ దళాలు జరిపినబూటకపు ఎన్కౌంటర్లో సిపిఐ మావోయిస్టు పార్టీ కేంద్ర నాయకులు గాజర్ల రవి, పార్టీ సీనియర్ నాయకులు అరుణ, అంజు మృతి చెందారన్నారు. మృతి వీరులకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ జోహార్లు అర్పిస్తుందన్నారు. వీరిని పోలీసులు ముందుగానే పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి, ఆ తర్వాత బూటకపు ఎన్కౌంటర్లో కాల్చి చంపారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య సూత్రాలకు తిలోదకాలుఇస్తుందన్నారు.ఆదివాసీలపై మావోయిస్టులపై జరుగుతున్నమారణకాండనుతక్షణమేఆపి మావోయి స్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ ఎంఎల్న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ డిమాండ్ చేస్తుందని చంద్రన్న పేర్కొన్నారు.

## ఆసనం,శ్వాస ప్రక్రియ,ధ్యానం మూడు కలగలసిన గొప్ప సాధన యోగా

మొదటిపేజీ తరువాయి

ప్రతిఒక్కరూ యోగాచేసేవిధంగా చర్యలు తీసుకోవడం ఆనందదాయకమన్నారు. యోగ అవగాహనకల్పించాలని, ప్రభుత్వ కార్యక్ర మంగా ఏర్పాటుచేసిన, ఒక ప్రభుత్వ కార్యక్రమాల్లా కాకుండా అధికారులు చిత్తశుద్ధితో, పట్టుదలతో ప్రజలకు యోగపై అవగాహన కల్పించడం అభి నందనీయమన్నారు. ప్రజా ప్రతినిధులు యోగపై ప్రచారం చేస్తే చాలు తక్కువసంఖ్యలో ఉంటామని, అధికారులు యోగపై అవగాహన కల్పించాలని సంకల్పించుకుంటే, ప్రజలఆరోగ్యం సమాజం బాగుపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ కన్సర్వే టివ్ ఆఫ్ ఫారెస్ట్ మూర్తి, మాట్లాడుతూ ప్రపంచానికి అవసరమైన యోగా ని ప్రజలందరికీ ఒక బహుమతిగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత 15సంవత్సరాలుగా మన దేశంలోనే కాకుండా, ఇతర దేశాలు కూడా యోగ అభ్యసించడంజరిగిందని తెలిపారు. ప్రతిరోజు20 నుండి 30నిమిషాల వరకు యోగ చేయగలిగితే ప్రతి ఒక్కరూ ఆనందంగా, శాంతియుతంగా, ఆరోగ్యవంతంగా ఉంటారనితెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి , జిల్లా అటవి అధికారి వి.ప్రభాకరరావు,ఈ యోగాసాధన కార్యక్రమంలో శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఫారెస్ట్ అకాడమీ సభ్యులు, పిడిడీఆర్డిఏ ఎన్విఎస్ మూర్తి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు, ప్రభుత్వ సంగీత కళాశాల మల్లాది నరసింహారావు బృందం గీతాలాపన చెయ్యడం జరిగింది.

## శానిపల్లంక వద్దరైల్వేలైన్ను పరిశీలించిన ఎంపీ హరీష్ బాలయోగి

మొదటిపేజీ తరువాయి

అనంతరం అమలాపురంలోని ఎంపీ నివాసం వద్దసౌత్ సెంట్రల్ రైల్వే అధికారులతో హరీష్ సమావేశం నిర్వహించారు. రైల్వే పనులు పూర్తి చేయడానికి రెవెన్యూ అధికారుల పూర్తి సహకారం చేస్తారని అలాగే నా వైపు నుండి కూడా పూర్తి సహకారం ఉంటుందని రైల్వే శాఖ అధికారులకు ఎంపీ హరీష్ బాలయోగి వివరించారు. ఈ సమావేశంలో సౌత్సెంట్రల్ రైల్వేడిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ఎ.బిద్దయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.అర్జున్ రావు పాల్గొన్నారు.

## యువత పోరుకు సిద్ధం

మొదటిపేజీ తరువాయి

ప్రతిఒక్క నిరుద్యోగికి రూ.36,000 చెల్లిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని వైసీపీ అనపర్తి వైసీపీయువజన విభాగం అధ్యక్షుడు దుర్గారెడ్డి డిమాండ్ చేశారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులుబనాయించి వేధింపులకు పాల్పడుతున్న అధికార ప్రభుత్వం, రాష్ట్ర శాంతిభద్రతల పరిస్థితిని పూర్తిగా గాడి తప్పించిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో జూన్ 23న జిల్లా కలెక్టరేట్ వద్దనిరసననిర్వహించి,విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల కోసం పోరాటం చేస్తామని ఆయన పిలుపునిచ్చారు. యువత అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలనిఆయనకోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం మెగా యోగాడే

మొదటిపేజీ తరువాయి

ప్రత్యామ్నాయ రోడ్లలో వాహనాలను మళ్లించడంపై జిల్లాకలెక్టర్ షణ్మోహన్పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. వాహన దారులకు, దుకాణాల యజమానులకు ముందుగానే సమాచారం అందించడం జరిగిందని, సాధారణ ప్రజలకు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని పోలీస్ శాఖను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమం పాల్గొనడానికి 10 లక్షల 88 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా తొమ్మిది లక్షల 70 వేల మంది వరకు సర్టిఫికెట్లు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వీరందరూ కూడా యోగా కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి, యోగ కార్యక్రమాలు నిర్వహించడానికి జిల్లాలో 5,580 ప్రాంతాలలో యోగాంధ్రా 2025 కార్యక్రమం శనివారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యోగా ఆంధ్ర కార్యక్రమం 6,225 మంది యోగ టీచర్లతో సక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సులభంగా చేయగల యోగా ఆసనాలు, శ్వాస పద్ధతులను నేర్పిస్తారన్నారు. ప్రభుత్వ అధికారులు,సిబ్బంది అందరూపెద్ద ఎత్తున హాజరై ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఘనంగా రెవెన్యూ డే దినోత్సవ వేడుకలు



**అమలాపురం, మేజర్ న్యూస్** :ప్రభుత్వ శాఖలన్నింటిలోకి రెవెన్యూ శాఖ తల్లి లాంటిదని రెవెన్యూ శాఖకు 45 రకాల ప్రభుత్వ శాఖలతో నిత్యం అనుబంధం ఉంటుందని, రానురాను రెవెన్యూ శాఖకు విశిష్టత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం రెండవ రెవె న్యూ డే దినోత్సవ వేడుకలు స్థానిక కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారని, 238 ఏళ్ల తర్వాత ఏపీలో రెవెన్యూ డే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రెవెన్యూ డే ను మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఉత్సవాలు మాదిరిగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారా లు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు, నీటి పన్నుతో సహా పలు అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేశారని, బోర్డు రెవెన్యూ శాఖగా రూపాంతరం చెందిందన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ విశిష్ట సేవలందించిన 44 మంది ఉద్యోగులకు, కమాండేషన్ ధృవపత్రాలు, మెమెం టోలు బహుకరించా రు. 18 మంది పదవి విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి మాట్లాడుతూ రెవెన్యూ క్రీడలు తో ప్రోత్సహించడం, రెవెన్యూ కేర్ పేరిట ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమం ప్రజాస్వామ్యంలో రెవిన్యూ శాఖ అత్యంత కీలకమై నదని, ప్రతీ రెవిన్యూ ఉద్యోగి రోజురోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకొని ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలన్నారు. బ్రిటీష్ పాలన కాలంలోనే రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. బ్రిటీష్ కాలం నుంచి ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా రెవెన్యూశాఖ సేవలు ఎంతో కీలక మన్నారు. రెవెన్యూ దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమన్నారు.డీఆర్‌ఓ రాజకుమారి మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగుల విధులు బాధ్యతలు గుర్తు చేసేందుకు రెవిన్యూ సేవల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకే రెవెన్యూ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పలువురు రెవెన్యూ ఉద్యోగులు ప్రసంగిస్తూ రెవెన్యూ ఉద్యోగులు ప్రజాభిముఖ పాలన, సత్వర స్పందన వంటి విలువలనుసరించి పని చేయాలన్నారు. ప్రభుత్వం రెవెన్యూ పై ఉంచిన నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా ఉద్యోగులు సమగ్రంగా, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేయగలిగితేనే ఈ వేడుకలు సార్థకం అవుతాయన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి జి.మమ్మీ, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, రెవెన్యూ శాఖ జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, తాసిల్దార్లు, వికాస జిల్లా మేనేజర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ సానా సతీష్ బాబు 10వ ప్రజాదర్బార్‌కి వినతులు



**కాకినాడ,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేడు శుక్రవారం 10వ ప్రజాదర్బార్‌ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం వద్ద నిర్వహించారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ సమస్యలను తెలిపారు. 21 వినతులు స్వీకరించి వాటిలో 3 వ్యక్తిగత వైద్య అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించామని క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ న్యూటన్, తలాటం హరీష్, చింతపల్లి అర్జున్, డిఆర్‌యుసిసి మెంబెర్ ముత్యాల అనిల్, లాయర్ దుర్గాప్రసాద్, జిన్నూరు బాబ్జి, పిపి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్ ఫర్ మైగ్రేషన్ ద్వారా 68 కేసుల పరిష్కారం





**అమలాపురం,మేజర్‌న్యూస్** :కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ద్వారా ఇప్పటి వరకు వివిధ రకాలకు సంబంధించిన 68 కేసులను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కార్యాలయ పనితీరుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిలో ఉద్యోగ సంబంధిత కేసులు 16, పాస్‌పోర్ట్ సంబంధిత కేసులు 3, విదేశాలలో పనుల నిర్వహణకు సంబంధించి విదేశాలకు వెళ్లి ఇబ్బంది పడిన 7 మందిని తిరిగి స్థానికంగా రప్పించడం జరిగిందని, ఒకరు పనుల నిమిత్తం వెళ్లి విదేశాలలో చనిపోవడం జరిగిందని, భారత రాయబార కార్యాలయం ద్వారా సంప్రదింపులు జరిపి ఆ యొక్క మృతదేహాన్ని స్థానికంగా తీసుకువచ్చి బంధువులకు అప్పగించడం జరిగిందన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా విదేశాలకు పనుల నిమిత్తం వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొంటున్న 7మంది తిరిగి స్థానికంగా వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఒకరు అగ్ని ప్రమాదంలో చనిపోవడం జరిగిందని, ఆ యొక్క పూర్తిగా కాలిన మృతదేహాన్ని గుర్తించేందుకు డిఎన్‌ఏ టెస్ట్ రిపోర్టును విదేశానికి పంపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానికంగా ఉన్న ఏజెంట్ల చేతిలో 33 మంది విదేశాలలో ఉద్యోగాలు పొందేందుకు డబ్బులు ఇచ్చి మోసపోయారని తెలిపారు. ఒక ఏజెంటు 12 మంది దగ్గర ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసపూరిత వాగ్దానాలతో ఒక్కొక్కరి వద్ద రూ.2 లక్షలు చొప్పున వసూలు చేయడం జరిగిందన్నారు. మరో ఏజెంటు 6 మంది వద్ద ఉద్యోగాల పేరిట సొమ్ములు వసూలు చేసి మోసగిం చారన్నారు. మోసపోయిన వారిలో కొంతమందికి ఇప్పటికే తిరిగి సొమ్ములు ఇప్పించడం జరిగిందని మిగిలిన వారికి సొమ్ములు ఇప్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.ఈయొక్క కేసుల పట్ల సత్వర పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ విభాగం తగు న్యాయం చేకూర్చడంతో పాటుగా 18 విదేశాలలో ఉద్యోగార్దులకు ఉద్యోగ అవకాశాలు కల్పనకు నిబద్ధత, అనుమతులు కలిగిన ఏజెన్సీలు ద్వారాఅక్కడి ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతరాయంగా కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డిఆర్వో రాజకుమారి, కోఆర్డినేటర్ జి.రమేష్, సిబ్బంది సత్తిబాబు, నాగేంద్ర, నాగ సుశీల, సఫియా తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సభ్యులకు భరోసా



**కాకినాడ, మేజర్ న్యూస్** : జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న వారి భద్రత, భవితవ్యం కోసం పార్టీ నాయకత్వం భరోసానిస్తుందని రాష్ట్ర పార్టీ ఉప కార్యదర్శి తాటికాయల వీరబాబు పేర్కొన్నారు. రమణయ్యపేటలో పార్టీ సభ్యత్వం తీసుకున్న వాలంటీర్లకు కిట్లను అందించిన వీరబాబు మాట్లాడారు. రాజకీయాలను ప్రక్షాళన చేద్దామని, సుపరిపాలన అందిద్దామని, ప్రజా సేవలో తరిద్దామనే ఆశలు, ఆకాంక్షలతో ప్రజా జీవితంలోకి పవన్ కళ్యాణ్ అడుగుపెట్టారన్నారు. పార్టీ సభ్యులకు భద్రత కల్పించే దిశగా రూ. 5 లక్షల జీవిత బీమా, రూ.50 వేలు ప్రమాద బీమా లభించనుందన్నారు. భావితరం భవిష్యత్తు కోసం, మార్పు కోసం జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న వాలంటీర్లు అభినందనీయులని వీరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ఎస్.శ్రీ నగేష్, ప్రసాద్ నాయుడు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



**- స్థానిక సమస్యలు పరిష్కరించాలి**

**కాకినాడ, మేజర్ న్యూస్** : ఆశ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూన్ 23వ తేదీన స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆఫీస్ వద్ద ధర్నా చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ నిర్ణయించింది. ఈసందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ నాయకత్వం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరసింహా నాయక్ వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ ఆశా వర్కర్స్ గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తు మాతా శిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేస్తున్నారు. ఆశా వర్కర్లు బడుగు బలహీన నిరుపేద కుటుంబాలకు చెందినవారు అయినా ప్రభుత్వం పదివేల రూపాయలు వేతనం ఇస్తుందని, ఉండటానికి ఇల్లు ఇవ్వకుండా కట్టుకోవడానికి లోన్ లేకుండా, తల్లికి వందనం అమలు చేయకుండా ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారుణం అన్నారు. నిత్యవసర సరుకుల ధరలుచూస్తే ఆకాశానంటాయి, ఇలాంటి పరిస్థితులలో ఆశావర్కర్ల బ్రతికే భారమైందని ఆమె వాపోయారు.తక్షణం ఆశ వర్కర్ల అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె కోరారు. ప్రభుత్వం నాసిరకమైన టుజీ ఫోన్లు మార్చి 4జి ఫోన్లు ఇవ్వాలని,టీబి, లెప్రసీ, ఎన్‌సిడి, ఫీవర్ సర్వే, పి.ఎం.వి.వి.వై అప్లికేషన్లు చేయించినవాటికి వారితోషకాలు ఇవ్వాలన్నారు.ఆన్లైన్లో చేసిన ప్రతి పనికి రికార్డులు పెట్టాలని అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్‌చేశారు.పిహెచ్‌సికి వచ్చిన ప్రతిసారి టిఏడిఏలు ఇవ్వాలని ఆమె తెలిపారు. ఈ స్థానిక సమస్యలపై జూన్ 23వ తేదీన స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద ఆశ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చారు.ఈధర్నాను జిల్లా వ్యాప్తంగా ఆశ వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా నాయకులు రాయుడు నాగలక్ష్మి, పి.అనంతలక్ష్మి, ఎం.భారతిప్రియ, ఆశాజ్యోతి, భవాని, ఎస్.లక్ష్మి, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9 జాతీయ సమ్మెకు కార్మికులు సిద్ధపడండి



**- కేంద్ర కార్మికసంఘాల పిలుపు**

**- కార్మికులను బానిసలుగా మార్చేందుకే 4 లేబర్ కోడ్లు : జిల్లా సదస్సులో వక్తలు**

**- కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కేంద్ర కార్మిక సంఘాల డిమాండ్**

**కాకినాడ, మేజర్ న్యూస్** : కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ జులై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కచేరిపేట, సిఐటియు కార్యాలయం నందు జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిఐటియు జిల్లా సిఐటియు అధ్యక్షుకు దువ్వ శేషాబాబ్జి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వరులు, ఐ.ఎన్.టి.యు.సి ఏపీ అండ్ తెలంగాణా ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాళ్లూరి రాజు, ఎ.ఐ.సి.సి.టి.యు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ బ్రిటిష్ వాడితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోట్లు తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏహక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఒకరి దయతో వచ్చినవి కాదని, వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. 3 నల్ల చట్టాలతో రైతులను,4లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. జులై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ పాల్గొంటున్నారని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, స్కీం వర్కర్లు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలపరచడం ద్వారా మోడీ కార్పొరేట్ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం గత 45 రోజుల నుండి జరుగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్ర సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు సంపూర్ణం మద్దతు తెలియజేశాయి. 25వ తేదీ లోపు అన్ని పరిశ్రమల యాజమాన్యాలకు, ప్రభుత్వ అధికారులకు సమ్మె నోటీసులు అందించాలని, 30వ తేదీ లోపు అన్ని మండల సదస్సులు నిర్వహించాలని, ఐదో తేదీ వరకు విస్తృతంగా కరపత్రాల పంపిణీ, కార్మికులను కలుసుకొని సమ్మె ప్రాధాన్యతను వివరించాలని, 7 మరియు 8వ తేదీలలో అన్ని మండల, జిల్లా కేంద్రాలలో బైక్ ర్యాలీలు, ఆటో ప్రచారం నిర్వహించాలని, 9వ తేదీ భారీ జన సమీకరణతో ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించాలని కార్యాచరణ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, టి.రాజా, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, ఏఐటీయూసీ నాయకులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ కే.ఆదినారాయణ, సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే.వీ.రామయ్య, బంగారు రాజేష్, నక్క లక్ష్మణ్, మీసాల చక్రవర్తి, సత్యనారాయణ, నిమ్మకాయల ఈశ్వరరావు, నక్క అప్పన్న, రాలిపూడి వెంకన్న, ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి గుబ్బల ఆదినారాయణమూర్తి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాగుల రఘువులు, గరగ దుర్గారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సోలార్ ఉత్పత్తి రేంజ్‌తో ఈస్ట్ మ్యాన్ క్లీన్ ఎనర్జీ

కాకినాడ, మేజర్‌న్యూస్ : ఈస్ట్ మ్యాన్ ఆటో, పవర్ లిమిటెడ్ అనేది ఒక సోలార్ ఎనర్జీ ఉత్పత్తులకి సంబంధించిన తయారీ సంస్థ. అది దాని పాదముద్రని ఆంధ్రప్రదేశ్ వరకు శక్తివంతమైన లైన్ అప్ అత్యధిక పనితీరు తో సోలార్ ఉత్పత్తులను అందిస్తుంది. మన్నికైన మరియు నిలకడైన శక్తి కోసం పెరుగుతున్న డిమాండ్ కి సమాధానం గా ఈస్ట్ మ్యాన్ ఇప్పుడు గ్రిడ్ టై ఇన్వెర్టర్స్, హైబ్రిడ్ ఇన్వెర్టర్‌లు, ఆఫ్ గ్రిడ్ ఇన్వెర్టర్ లు, లీడ్ యాసిడ్ మరియు లిథియం బ్యాటరీలు, సోలార్ ప్యానల్స్‌ని అందిస్తుంది. వాటన్నటినీ గృహ అవసరాలకు, కమర్షియల్ మరియు పరిశ్రమలో వాడుక కోసం తయారు చేసారు. ఈస్ట్‌మ్యాన్ యొక్క ఇన్వెర్టర్ రేంజ్ అనేది రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ని ఎలాంటి అంతరాయం లేకుండా చెయ్యడానికి తయారు చేసారు. అవి వినియోగదారులకు కావాల్సిన సోలార్ ఎనర్జీని గ్రిడ్ కి తిరిగి వెనక్కి పంపించడానికి సహాయపడతాయి. అలా అది ఎలెక్ట్రిసిటీ బిల్స్‌ని బాగా తగ్గిస్తుంది మరియు పచ్చని శక్తి యొక్క వాడుకకి మద్దతు ఇస్తుంది.

# ప్రజలకు విశేష సేవలు అందించే శాఖ రెవెన్యూ శాఖ




**- తాసిల్దార్ బి.ఎం.ముక్తేశ్వరరావు**

**- రావులపాలెంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు**

**రావులపాలెం, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రజలకు విశేష సేవలను అందించే శాఖలు అన్నింట్లోకి రెవిన్యూ శాఖ అత్యుత్తమమైనదని రావులపాలెం తహసిల్దార్ బిఎమ్ ముక్తేశ్వరరావు అన్నారు. రావులపాలెంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలను స్థానిక మండల ప్రజాప్రరిషత్ కార్యక్రమంలో తహసిల్దార్ బి.ఎం.ముక్తేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్తేశ్వరరావు మాట్లాడుతూ పూర్వం బ్రిటీష్ వారి కాలంలోనే 1976 సంవత్సరంలో రెవెన్యూ వ్యవస్థ ఏర్పడిందని నాటి నుండి రెవెన్యూ వ్యవస్థ ప్రజలకు అనేక సేవలను అందిస్తూ ముందుకు సాగుతుందని ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చే శాఖలలో రెవెన్యూ శాఖ ప్రదమముగా ఉండేదని అయితే గత కొంతకాలంగా పరిపాలన సౌలభ్యం కొరకు కొన్ని శాఖలను రెవెన్యూ శాఖ నుండి వేరు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరికి కావలసినటువంటి అనేక ధృవపత్రాలను మంజూరు చేయడంలో రెవిన్యూ శాఖ కీలక భూమికి పోషిస్తుందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా గతంలో రెవెన్యూ శాఖలో విశేష సేవలందించిన రిటైర్డ్ తాసిల్దార్ లు కొప్పిశెట్టి దుర్గారావు, తనికెళ్ళ శివానందంలను ఘనంగా సత్కరించారు అలాగే రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలందిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్,సర్వేరులకు వి.ఆర్.ఓ.లకు వి.ఆర్.ఏ.లకు తాహశిల్దార్ ముక్తేశ్వరరావు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం జడ్పిటిసి కుడిపూడి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ కస్టర్ ఇంచార్జ్ మరియు మాజీ ఆత్మ చైర్మన్ జక్కంపూడి వెంకటస్వామి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తుల పట్టాభిరామారావు, డిప్యూటీ తహసిల్దార్ ఎన్ శ్రీనివాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సూర్యకాంతం, మండల సర్వేయర్ రవిశంకర్, సీనియర్ అసిస్టెంట్ రవి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన యోగ సాధన కార్యక్రమం



**కాకినాడ, మేజర్‌న్యూస్** : స్థానిక నరసన్న నగర్ పాండురంగ స్వామి ఆలయం ప్రక్కన ఉన్న పతంజలి యోగ సమితి భవనంలో కాకినాడ ఐడిఎ సభ్యులకు యోగ గురువులు రామచంద్ర రాజు షర్మిల ఆధ్వర్యాన యోగ సాధన చేసారు. అనంతరం సభ్యులందరూ యోగ గురువులు రామచంద్ర రాజు, షర్మిల లను ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ యోగా సాధన వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తుందని, యోగ గురువు యొక్క మార్గదర్శకత్వం చాలా ముఖ్యం అని,అభ్యాసకుడు తన గురువు సూచనలను ఖచ్చితంగా పాటించి వారి బోధనలను అనుసరిస్తే ఆరోగ్య అభివృద్ధికి ఎంతో సహాయపడుతుందని, గురువులు నేర్పే యోగాలో, శ్వాస నియంత్రణ, ధ్యానం మరియు నైతిక సూత్రాలు కూడా ఉంటాయని. ఇవన్నీ శారీరక మరియు మానసిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడతాయని అన్నారు.యోగ గురువులు రామచంద్ర రాజు మాట్లాడుతూ యోగా అనేది వేల సంవత్సరాల నాటి పురాతన భారతీయ తత్వశాస్త్రం అని, ఇది ఆధ్యాత్మిక జ్ఞానోదయానికి మార్గంగా రూపొందించబడిందని యోగాలో అనేక రకాలున్నాయని, కానీ ప్రతి ఒక్కటి తప్పనిసరిగా శ్వాస అవగాహనతో సాధన చేసే నిర్మాణాత్మక భంగిమలపై (ఆసనాలు) ఆధారపడి ఉంటుందని అన్నారు. యోగాను క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల హృదయ సంబంధ ఫిట్‌నెస్ పెరగడం, కండరాల బలం మెరుగుపడటం మరియు రక్తపోటు సాధారణీకరణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని, యోగా ఒత్తిడికి ప్రసిద్ధ విరుగుడు మరియు మెరుగైన నిద్ర విధానాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు డా. శ్రీవల్లి, డా. చైతన్య, డా. సిరాజ్, శ్రీరామ్, యోగ సభ్యులు పాల్గొన్నారు.

## అక్షయ సేవాసమితి ఆర్థిక సహాయం



**రావులపాలెం, మేజర్ న్యూస్** : మండల పరిధిలో గల లక్ష్మీ పోలవరం గ్రామానికి చెందిన కొప్పినీడి రాంబాబు ఇటుకల బట్టీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా చేస్తాడు. డ్యూటీకి వెళ్తుండగా బండి ప్రమాదవశాత్తు పడిపోవడం వలన కాలు చెయ్యి విరిగిపోయాయి. ఈయనకు వైద్యం చేయించుకునే స్తోమత లేక అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి 10,000 రూపాయలు, కె.పావని 1000, లంకె వెంకటేశ్వర్లు 500, మిరియాల సుబ్బరాజు 500, బైరిశెట్టి శ్రీను 500 మొత్తం 12,500 రూపాయలును లక్ష్మీ పోలవరం గ్రామనికి వెళ్లి అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతుల మీదుగా రాంబాబు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. దీనికి సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో రెవెన్యూ కీలకం



**కాకినాడ,మేజర్‌న్యూస్** : బ్రిటిష్ పాలన కాలంలోనే ఏర్పడిన రెవెన్యూ శాఖ ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైందని విశ్రాంత తాసిల్దార్ రేలంగి బాపిరాజు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డుఏర్పాటుఅవడంతో ప్రతిఏటాజూన్ 20న రెవెన్యూ దినోత్సవం గా జరుపుకుంటున్నా మన్నారు. సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవెన్యూ శాఖ స్పందించి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. ఎన్నికలు నిర్వహించాలంటే కీలక పాత్ర పోషించేది రెవెన్యూ శాఖ అని అన్నారు. దేశం ఆర్థికంగా ఎదగాలంటే రెవెన్యూ శాఖ కీలకమని బాపిరాజు తెలిపారు. ట్రస్టు నిర్వాహకులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో బాపిరాజును ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఓం నమశ్శివాయ, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం







కాకినాడ,మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాలనలో అత్యంత కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు నిత్యం సేవలు అందించే అవకాశం రెవెన్యూ శాఖకు ఉంటుందని, మారుతున్న కాలానుగుణంగా రెవెన్యూ సేవలను మరింత సమర్థతతో ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన..జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కేఆర్సీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రత్నకుమారి, పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణి ఇతర అధికారులతో కలిసి తోట సుధాకర్ ప్రసాద్ చిత్రపటానికి పూలమా వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జిల్లాలోని వివిధ మండలాల తహశీల్దార్లు, ఇతర సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు. పదవి విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను ఈ సందర్భంగా ఆయన సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అతి ప్రాచీనమైనదన్నారు. ప్రభుత్వ పాలనలో అత్యంత కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు నిత్యం సేవలు అందించే అవకాశం రెవెన్యూ శాఖకు ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాలను తీర్చే విధంగా రెవెన్యూ సేవలను మరింత సమర్థతతో అందించాలన్నారు. పేద, సామాన్య ప్రజలకు అత్యంత చేరువగా రెవెన్యూ సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ సిబ్బందికి సంబంధించి తన దృష్టికి తీసుకువచ్చిన వివిధ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ..గత 2024 నుంచి జూన్ 20న రెవిన్యూ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. భూమి ఉన్నంతవరకు రెవెన్యూ శాఖ ఉంటుందని, పుట్టుక దగ్గర నుంచి మరణం వరకు రెవెన్యూ శాఖ సేవలు అందిస్తుందన్నారు. స్వాతంత్రం రాకముందు 1786 జూన్ 20న బ్రిటిష్ పాలకులు బోర్డ్ ఆఫ్ రెవెన్యూను ఏర్పాటు చేశారన్నారు.

రెవెన్యూ శాఖ ద్వారా అందిస్తున్న ప్రభుత్వ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ శాఖలో జరిగిన మార్పులకు అనుగుణంగా వివిధ నూతన అంశాలు, చట్టాలపై రెవెన్యూ అధికారులు, సిబ్బంది అవగాహన పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఏపీఆర్ఎస్ఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శ్రీనాథ్‌రావు, జిల్లా ఏపీజీఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.జగన్నాథం, వీఆర్వో అసోసియేషన్ ప్రెసిడెంట్ చిన్నారావు, జిల్లా వీఆర్ఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బులు, జిల్లా ఆఫీస్ సబార్డినేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.చినపాపారావు, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్, వివిధ మండలాల తహశీల్దార్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూములు విభజనకు ఫీజు మినహాయింపు



అమలాపురం, మేజర్ న్యూస్ : సర్వే పూర్తి కాబడిన గ్రామముల యందు వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన భూయజమానులు వారియొక్క భూములను విభజన చేయుటకు ప్రభుత్వంవారు నిర్దేశించిన 500 రూపాయల రుసుమును పూర్తిగా మినహాయించి ఉచితంగా ఈ సేవను పొందుటకు అవకాశము కల్పించడమైనదని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి చెప్పారు. దీనికి గాను కేవలం నామ మాత్రపు దరఖాస్తు రుసుము 50 రూపాయలను గ్రామ సచివాలయము నందు చెల్లించి జూన్ 30వ తేదీ లోపు దర ఖాస్తు చేసుకొనవలసినదిగా జేసీ నిశాంతి విజ్ఞప్తి చేశారు. ఈ సదావకాశాన్ని జాయింట్ పట్టాదారులు అందరూ ఉపయోగించుకుని జాయింట్ పట్టాలను విడివిడిగా విభజన చేయించుకోవలసినదిగా కోరారు.

దీనివలన ప్రభుత్వ సంక్షేమ పథకాలైన “అన్నదాత సుఖీభవ”, “తల్లికి వందనం” మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించబడతారన్నారు. కావున జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన భూ యజమానులు జాయింట్ పట్టా విభజన కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలసినదిగా జేసీ తెలియజేసారు.

## ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన జిల్లా విద్యార్థులు



రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : విక్టరీ షోటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్విటేషన్ కరాటే చాంపియన్‌షిప్‌లో జిల్లా విద్యార్థులు సత్తాచాటారు. ఎన్టీఆర్ఇండోర్ స్టేడియం తెనాలిలో జరిగిన కరాటే పోటీలలో రాజమహేంద్రవరం మరియు ధవలేశ్వరం విద్యార్ధిని విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. కటాస్ విభాగంలో మరియు కుమిటే విభాగంలో కే.జాక్ క్యాస్, జి.ధనశ్రీ, జి.యశస్వి, ఎన్.శ్రీ లక్ష్మీ లత, కె.లావణ్య రమ్య, టి.శ్రీగణేష్, ఏ.జి.వికాస్ నారాయణ,ఏ.హర్షవర్ధన్ సాయి, ఎమ్.అభి, కె.భవిష్య,కె.లాస్య,సహస్ర, పి.పూజ, ఎ.జి.వి.నారాయణ, పి.శ్రీరామ్, ఎన్.శరత్, శ్రీ వంశీ, నెన్సీ, షేక్ అహ్మద్ నూర్, ఈశ్వర్, వి.భువన, నాగేశ్వరి, ఎన్.నిఖిలేష్, సిహెచ్.మోక్షన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. మరియు గ్రాండ్ ఛాంపియన్ షిప్ బ్లాక్ బెల్ట్ విభాగంలో గర్ల్స్‌లో కే.లక్ష్మిభవాని ఛాంపియన్ కప్ కైవసం చేసుకున్నారు.

బాయ్స్ విభాగంలో చరణ్ ఛాంపియన్ కప్ కైవసం చేసుకున్నాడు. వీరిని అభినందనలు తెలుపుతూ సౌత్ జోన్ డీస్పీ ఎస్.భవ్య కిషోర్ పిల్లలు మానసికంగా శారీకరంగా దృఢపడాలన్నారు.సౌత్‌జోన్ డీస్పీ ఎస్.భవ్య కిషోర్ చేతులు మీదిగా మెడల్స్ అండ్ కప్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాస్టర్ పిల్లి అరుణకుమార్, కోచ్ పైడిమాళ్ళ సుధీర్ కుమార్ మరియు నాగేశ్వరి, కావ్య మరియు తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక రుగ్మతలు దూరం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : యోగాతో ప్రతి ఒక్కరిలోనూ మానసిక రుగ్మతులు దూరమవుతాయని మండల ప్రత్యేక అధికారి రామారావు, ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్, ఎంఈఓ వర ప్రసాదరావు లు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమ పర్యవేక్షణ అధికారులతో సమావేశం ఏర్పాటు నిర్వహించారు. 21న అంతర్జాతీ య యోగాంధ్ర దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర పర్యవేక్షణ అధికారులు అందరు ఉదయం వారికి నియమించబడిన గ్రామాలకు వెళ్ళి అందరిని కోఆర్డినేషన్ చేసుకొని యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# ఐఐఎఫ్‌టి క్యాంపస్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**– అధికారులు, గుత్తే దారులతో సమీక్ష**

**– పనులు వేగవంతం చేయాలని సూచన**



కాకినాడ, మేజర్ న్యూస్ : యు.కొత్తపల్లి మండలం, పొన్నాడ వద్ద 25 ఎకరాల విస్తీర్ణంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐ.ఐ.ఎఫ్.టి) క్యాంపస్ నిర్మాణ పనులను శు క్రవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ముందుగా ఆయన సంబంధిత అధికారులు, గుత్తేదారుతో కలిసి క్యాంపస్ లో నిర్మాణంలో ఉన్న తరగతి గదులు, హాస్టల్ భవనాలు, ల్యాబ్‌తోపాటు ఇతర విభాగాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన అధికారులతో సమావేశమై పనులు పురోగతిపై చర్చించి నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ. 229.81 కోట్ల వ్యయంతో మూడేళ్ల క్రితం క్యాంపస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టగా గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు ఇవ్వకుండా తాత్సారం చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కేవలం 20 శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. ఈ దశలో కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత తాను వ్యక్తిగతంగా దీనిపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడంతో ఏడాదిలోనే 80 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న కేంద్ర ప్రభుత్వ వాటా నిధుల కోసం పలుమార్లు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, సంబంధిత శాఖ అధికారులను కలిసి ఒత్తిడి చేయగా కేంద్రం ఇటీవల రూ. 25 కోట్లు విడుదల చేసిందన్నారు. నిధులు అందుబాటులో ఉన్నందున పనుల్లో వేగం పెంచి క్యాంపస్ ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెండింగ్ నిధుల కోసం తనవంతు ప్రయత్నం చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. క్యాంపస్ నిర్మాణానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ లకు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : మండల కేంద్రం ఆత్రేయపురం గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో ఎస్ఐ ఎస్.రాము పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 2330 రూపాయలు నగదు మరియు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఎవరైనా సరే పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భారతదేశ వారసత్వ సాంస్కృతిక సంపద యోగా



**అమలాపురం, మేజర్‌న్యూస్** : భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరించడం మన దేశానికి ఎంతో గర్వకారణమని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక కలెక్టరేట్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి యోగా దినోత్సవ వేడుకల నిర్వహణ తీరుతెన్నులను వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిని ఒప్పించి అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రకటించి పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న యోగాసనాలు గూర్చి తెలియజేశారు. యోగ సాధన ద్వారా శారీరకంగా మరింత శక్తిలభిస్తుందన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా వివిధవర్గాలవారిని భాగస్వాములను చేసి వారి ద్వారా ప్రజలను చెతన్యవంతులు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ మండలాలు పట్టణాలలో శిక్షకులతో యోగాసనాలను సాధన చేయించామన్నారు. శారీరక రుగ్మతల నుంచి రక్షణ పొందేందుకు యోగాసనాలను ఆచరించడం ఉత్తమ మార్గంగా ఎంచుకోవాల్సిన అవసరముందన్నారు. మనసును లగ్నం చేసి యోగా శిక్షకుల సూచన మేరకు ఆసనాలను ఆచరించడం ద్వారా మనసును, శరీరాన్ని ఆధీనంలో ఉంచుకొని దృఢత్వం పొందేందుకు కృషిచేయాలన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో మానసిక ఒత్తిడితోపాటు శరీరక శ్రమ ఆధికమై అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. రోజువారి జీవనంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని పరిశోధనల్లో తేలిందని, యోగా సాధన శరీరానికి నూతన శక్తిని ఇస్తుందన్నారు. రుగ్మతుల నుండి రక్షణ పొంది ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల సాధనే ప్రధానమన్నారు. భారతదేశ వారసత్వ సాంస్కృతిక సంపద యోగా అన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, వైభవంగా నిర్వ హించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే 4,650 వేదికలలో సుమారు 8 లక్షల మంది పాల్గొని శిక్షకుల ద్వారా యోగా సనాలు వేసేందుకుసిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో స్థానిక కిమ్స్ వైద్యశాల నందు సుమారు 5 వేల మందితో యోగాసనాలు ఉదయం 7 నుండి 8 గంటల మధ్య వేయించడం జరుగుతుందన్నారు. నిత్యం శారీరక శ్రమతో సతమతమయ్యేవారికి యోగాసనాలు దివ్య ఔషధం వంటివన్నారు. ఆరోగ్యకరమైన సుఖమైన సమాజ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించి భావితరాలకు వారసులుగా నిలవాలన్నారు. ఒక భూమి ఒక ఆరోగ్యం ఇతివృత్తంతో, ఈనెల 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించిన ఉన్నట్లు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో మనకు నియంత్రణ కలిగి ఏకాగ్రతతో శారీరక మానసిక ప్రశాంతత కొరకు అందరూ యోగా అనుసరించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలన్న ముఖ్యమంత్రి చొరవను అందరూ బలపరచాలన్నారు. ఇప్పటికే జిల్లాలో దేవాలయ,బీచ్,పర్యాటక ప్రాంతాలలో యోగ ఆచరణ కార్యక్రమాలు ప్రతిరోజు ఒక ఇతివృత్తంతో యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీలో 9(ఏ)ఎయిర్ ఎస్.క్యూ.ఎన్ (టి)ఎన్.సి.సి క్యాంపు విజయవంతం



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** 11 జూన్ నుంచి 20 జూన్ వరకు ఆదిత్య యూనివర్సిటీ లో జరిగిన సి.ఏ.టి.సి. -7 క్యాంపు విజయవంతంగా ముగిసింది అని 9(ఏ)ఎయిర్ ఎస్.క్యూ.ఎన్ (టి) ఎన్.సి.సి. కాకినాడ కమాండింగ్ ఆఫీసర్- గ్రూప్ కెప్టెన్ ప్రవీణ్ బాబు తెలిపారు. పది రోజుల పాటు నిర్వహించిన ఈ క్యాంపు లో క్యాడట్స్ కి దేశ భద్రత, సైబర్ నేరాలపై అవగాహన మరియు ఎన్.డి.ఆర్.ఎఫ్.బృందం ద్వారా ప్రకృతి విపత్తుల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. పర్యావరణ అవగాహన కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పర్యావరణాన్ని పరిరక్షించాలి అని తెలిపారు. ఈ క్యాంపు లో ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన 450 మంది క్యాడెట్స్‌కి ఆదిత్య యూనివర్సిటీ అతిథ్యం ఇవ్వడం, ఎన్.సి.సి. క్యాడెట్స్‌ని ప్రోత్సహించడం ఎంతో గొప్ప విషయమని తెలియచేసారు. ఇంతటి చక్కటి అతిథ్యం ఇవ్వడం మరువలేనిదని ఎన్.సి.సి అధికారులు, వివిధ కళాశాల ఏ.ఎన్.ఓ.లు, పాఠశాల ఎన్.ఓ.లు ఆనందం వ్యక్తం చేశారు. ఇంతటి ప్రోత్సాహం అందిస్తున్న ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎం.శ్రీనివాస రెడ్డికి 9(ఏ)ఎయిర్ ఎస్.క్యూ.ఎన్ (టి) ఎన్.సి.సి. సి.ఓ.- గ్రూప్ కెప్టెన్ ప్రవీణ్ బాబు కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసి అభినందనలు తెలియజేశారు.

# ప్రజల గుండెల్లో ఉన్న జగన్మోహన్ రెడ్డిని భూస్థాపితం చేయడం ఎవరి తరం కాదు

**- గోరంట్ల వ్యాఖ్యలు సిగ్గుచేటు**

**- జమ్మలమడక నాగమణి**



**కాకినాడ, మేజర్‌న్యూస్** : జగన్మోహన్ రెడ్డిని భూస్థాపితం చేస్తామంటూ చంద్రబాబు ఆయన తల నరికేస్తామంటూ గోరంట్ల చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను దిగజార్చి హత్యా రాజకీయాలను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తాము అభిమానించే నాయకుని కలుసుకోవడం కూడా తప్పే అన్నట్లు చిత్రీకరించే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం ఉందని ఆమె విమర్శించారు. ప్రతిపక్ష నాయకుని యొక్క చావును కోరుకుంటున్నారు అంటే అధికార పక్షం యొక్క ఆలోచన విధానం ఏమిటో ప్రజలకు అర్థం అవుతుందని అన్నారు. ఇటువంటి ఆలోచనలు కలిగిన నాయకులు ఎంతమందిని భూస్థాపితం చేసి తమ అధికారాన్ని కాపాడుకుంటారని ఆమె ప్రశ్నించారు. గతంలో కూడా అయ్యన్నపాత్రుడు జగన్ఓడిపోయాడు తప్ప చచ్చిపోలేదని వ్యాఖ్యానించారని, వీరి ఆలోచన విధానం చూస్తుంటే అధికారం దక్కించుకోవడానికి ఎవరినైనా చంపడానికి కూడా వెనుకాడరు అనే విషయం అర్థం అవుతుందని అన్నారు. గతంలో చంద్రబాబు కూడా వెన్నుపోటు రాజకీయాల ద్వారా ఎన్టీఆర్ ను భూస్థాపితం చేయడానికి ప్రయత్నించారని అది తన వల్ల సాధ్యం కాదని గ్రహించి నేడు తన పార్టీని అధికారాన్ని కాపాడుకోవడానికి ఆయన విగ్రహాలకు పూజిస్తున్నట్లు నటిస్తున్నారని ఆమె విమర్శించారు. కాపు నాయకులు ఎదగకూడదని ఉద్దేశంతోనే వంగవీటి మోహన రంగాను భూస్థాపితం చేశారని, ఇలా చెప్పుకుంటూ పోతుంటే తమ స్వార్థ రాజకీయాల కోసం ఎవరినైనా భూస్థాపితం చేయడానికి చంద్రబాబు వెనుకాడబోరని ఆమె అన్నారు. జగన్కు ప్రజల్లో ఉన్న అభిమానాన్ని చూసి ఓర్వలేక ఏదో విధంగా ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి రాజకీయాలు చేస్తున్నారని ఆమె అన్నారు. ప్రజల గుండెల్లో ఉన్న జగన్ లాంటి నాయకుడిని భూస్థాపితం చేయడం ఎవరికీ సాధ్యం కాదని ఆమె అన్నారు. చంద్రబాబు, గోరంట్ల, అయ్యన్నపాత్రుడుల వ్యాఖ్యలను సుమోటోగా పరిగణించి కోర్టులు తమ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డికి రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# సామాన్య ప్రజలకు అందుబాటులో రెవెన్యూ సేవలు

**- ఆర్డీఓ శ్రీరమణి**



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** సామాన్య ప్రజలకు అందు బాటులో రెవెన్యూ సేవలు ఎప్పుడూ ఉంటాయని ఆర్డీఓ కె.శ్రీరమణి పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా పెద్దాపురంఆర్డీఓ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్.వెంకట లక్ష్మీ ఆధ్వర్యంలో రెవెన్యూ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆర్డీఓ కె.శ్రీరమణి, సివిల్ సప్లై డైరెక్టర్ తుమ్మల పద్మజ,కూటమి నాయకులు పాల్గొన్నారు. ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ సామాన్య ప్రజలకు రెవెన్యూ సర్వీస్‌లు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, అలాగే రెవెన్యూ అధికారులు విధుల నిర్వహణలో ప్రతిభ ఎప్పుడు కనబరుస్తూ ఉండాలని, విధులతో పాటు బాధ్యతలు ఎరిగి పనిచేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ తుమ్మల పద్మజ, గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, మాజీ తహశీల్దార్లు, రెవెన్యూ సేవల గురించి వివరించడం జరిగింది. అనంతరం రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించి, పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను, ఆర్డీఓ, కూటమి నాయకులఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, డిటిలు ఎం.వి.భానుకుమార్, టి.కాంతారావు, విజయ కుమారి, ఎపిఆర్ఎస్ఏ నాయకులు విజయ్‌కుమార్, కూటమి నాయకులు మర్లావ సర్పంచ్ తోట రామకృష్ణ, టిడిపి మండలాధ్యక్షులు మరియు తిరుపతి సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, దేవళ్ళ సతీష్, నూనె రామారావు,అడ్డూరిభాస్కర్, ఐటిడిపి నియోజకవర్గ నాయకులు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ రేలంగి వెంకట్రావు, కొమ్మిరెడ్డి బుజ్జి, ఓబిలిశెట్టి గునేశ్వరరావు, వీఆర్వోలు, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం మండలంలో ఎక్సైజ్ దాడులు

**- 12 లీటర్ల నాటు సారా స్వాధీనం**

**- ముగ్గురు వ్యక్తులు అరెస్ట్**

**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్** : కొత్తపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆత్రేయపురం మండలం ఉచ్చిలికి చెందిన దుర్గ వద్ద ఐదు లీటర్లు, వెలిచేరు గ్రామానికి చెందిన నిచ్చెన కోళ్ల నాగమణి వద్ద రెండు లీటర్లు, అత్తిలి ఊదలయ్య వద్ద ఐదు లీటర్లు చొప్పున మొత్తం 12 లీటర్ల నాటు సారాన్ని స్వాధీనం చేసుకుని నిందితులు ముగ్గురిని కొత్తపేట కోర్టులో హాజరుపరచగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిందని సీఐ కాత్యాయిని తెలిపారు.

# జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసరావు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బల్లంకి శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాసరావు కాకినాడ పిఆర్ ప్రభుత్వబాలుర జూనియర్ కళాశాల నందు కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేసి పదోన్నతిపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పని చేసిన శిరీష బదిలీపై చాగల్లు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని 2025 బి26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు జరుగుతున్నాయని10వ తరగతి ఉత్తీర్ణలైన విద్యార్థిని విద్యార్థులు ఈనెల30లోగా నేరుగా కళాశాలకు వచ్చి ప్రవేశాలు పొందవచ్చని శ్రీనివాసరావు తెలిపారు. కళాశాల సిబ్బంది శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# పోలీసు స్టేషన్‌లో పడిపోయిన మహిళ





**– మానవత్వంతో ఆదుకున్న ఎస్ఐ**

**కరప,మేజర్‌న్యూస్** : మండల కేంద్రం కరప గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలికను ఇదే గ్రామానికి చెందిన ఓ యువకుడు కిడ్నాప్ చేశాడు. శుక్రవారంతో 13 రోజులైంది. ఇంతవరకు బాలిక ఆచూకీ లేదు. దీంతో ఆమె తల్లి ఆ రోజు నుంచి ఇప్పటివరకు ఆహారం ముట్టుకోలేదు. కేవలం మంచినీరు, ద్రవపదార్థాలు తీసుకుంటోంది. ప్రతిరోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు వచ్చి తన కూతురు గురించి అడుగుతోంది. శుక్రవారం ఇలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చింది. కుర్చీలో కూర్చునే హఠాత్తుగా కింద పడిపోయింది. అదే సమయానికి అక్కడున్న కొందరు మీడియా ప్రతినిధులు వీడియో తీస్తుండగా ఏఎస్ఐ వారిపై చిందులు తొక్కారు. లోపల వేస్తానని హెచ్చరించారు. స్పృహతప్పి పడిపోయిన మహిళ గురించి పట్టించుకోకుండా మీడియాపై కేకలు వేస్తుండడంతో వారు ఆయనను ప్రశ్నించారు. అదే సమయానికి అక్కడికి వచ్చిన ఎస్సై తోట సునీత మానవత్వాన్ని ప్రదర్శించారు. కింద పడిపోయిన యువతికి మంచినీరు పట్టించి వెంటనే ఆటో తీసుకొచ్చి వేలంగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస నాయక్ ఆమెకు ఇంజక్షన్లు ఇచ్చి సిలైన్ పెట్టారు. ఆహారం తీసుకోకపోవడంతో సీరియస్ అయిందని వెల్లడించారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. 13 రోజులుగా కుమార్తె కనపడక తిండి తినకపోవడంతో తన భార్య పరిస్థితి ఇలా అయిందని, చనిపోతుందన్న భయం ఏర్పడిందని ఆమె భర్త గోవిందు తెలిపారు. 13 రోజులుగా బాలిక ఆచూకీ కనుగొనలేకపోయారంటూ పోలీసులపై గ్రామస్తులు మండిపడుతున్నారు. మానవత్వంతో వ్యవహరించాల్సిన ఏఎస్ఐ కుమార్తె ఆచూకీ అడిగేందుకు స్టేషన్‌కు వారిని, ఫోటో తీసేందుకు వచ్చినవారిపై కేకలు వేయడం, బయటికి పొమ్మని హెచ్చరించడంపై విమర్శలు తలెత్తుతున్నాయి. కరప పోలీసులకు మంచి పేరుంది. స్టేషన్ ఏర్పడినప్పటి నుంచి ఇలాంటి ఏఎస్ఐ ను చూడలేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఏఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఎస్ఐ సునీత మానవత్వం ప్రదర్శించడంతో సకాలంలో ఆమెకు వైద్యం అందిందని అక్కడ ఉన్నవారు ఎస్ఐ ను అభినందించారు. బాలిక ఆచూకీ కోసం చర్యలు వేగవంతం చేయాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి. ఆమె తల్లి చనిపోక ముందే కుమార్తెను తీసుకొచ్చే ఏర్పాటు చేయాలని కుటుంబీకులు ప్రార్థిస్తున్నారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న తహసిల్దార్ సీతాపతిరావు



**పెదపూడి, మేజర్ న్యూస్** : పెదపూడి మండలంలో తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న సీతాపతి రావు సేవల అభినందనీయమని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎస్ఎస్ మోహన్ అన్నారు. సీతాపతి రావు అందిస్తున్న విశేష సేవలకు గాను ఉత్తమరెవెన్యూ సేవా పురస్కారాన్ని అందించడం జరిగిందని అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ కార్యాలయంలో రెవిన్యూ డే సందర్భంగా పెదపూడి తహసిల్దార్ సీతాపతి రావు కు ఉత్తమ రెవిన్యూ సేవా పురస్కారాన్ని అందించారు. నిస్వార్థంగా, ప్రజలతో మమేకమై ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ ప్రజలకు సేవలందించినప్పుడు గుర్తింపు దానంతట అదే వస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా సీతాపతి రావు మాట్లాడుతూ ఉత్తమ రెవిన్యూ సేవా పురస్కారాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఈ పురస్కారం అందుకోవడంతో నా బాధ్యత మరింత పెరిగిందని, నా విధి నిర్వహణలో ప్రజాసేవకే ప్రధాని ఇస్తానని, ప్రజలకు గాని, ప్రభుత్వానికి గాని ఏ విధమైన ఇబ్బందులు లేకుండా పనిచేస్తానని అన్నారు. సేవా పురస్కారాన్ని అందుకున్న పెదపూడి తహసిల్దార్ సీతాపతి రావుకు అనేకమంది ప్రముఖులు, రెవెన్యూ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## మండల డిటికి జిల్లా ఉత్తమ సేవ అవార్డు



**ఆలమూరు, మేజర్ న్యూస్** : స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తాహాసిల్దార్ సుబ్బరాజుకు జిల్లా ఉత్తమ సేవ అవార్డు వరించింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. అలాగే నవాబుపేట వీఆర్వోగా సేవలు అందిస్తున్న జి.రామకృష్ణ కు జిల్లా ఉత్తమ సేవ అవార్డు కు ఎంపిక కాగా ఆయన అందుకున్నారు. దీంతో వారు ఇరువురిని తాహసిల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీడీవో ఏ.రాజు, ఆలమూరు డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు, తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ది ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం



**కాకినాడ,మేజర్‌న్యూస్** : దిఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్‌గా డా. జంద్యాల శివకుమార్, సెక్రటరీ గా కొప్పన ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ఆఫీసర్ రిటైర్డ్ డిప్యూటి కలెక్టర్ కె.సూర్యరావు తెలిపారు.కాకినాడ హెూటల్ జయా రెసిడెన్సీలో ది ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది.సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక ఎలక్షన్ ఆఫీసర్ రిటైర్డ్ డిప్యూటి కలెక్టర్ కె.సూర్యరావు నిర్వహించారు.కార్యవర్గం 6పోస్టులకుగాను ఒకోక్క నామినేషన్ రావడంతో కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ సూర్యరావు ప్రకటించారు. నూతన కార్యవర్గం ఎలక్షన్ సర్టిఫికెటును ఎలక్షన్ ఆఫీసర్ ప్రెసిడెంట్ శివకుమార్కు అందజేసారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ప్రెసిడెంట్ డా.శివకుమార్,సెక్రటరీకొప్పనప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ ఎన్.బంగ్రా రాజు,జాయింట్ సెక్రటరీ నక్కా శ్రీనగేష్, ట్రెజరర్ బి.ఎస్.ఎన్.మూర్తి, కౌన్సిలర్ఎ.వి.టి.వర్మ,ప్లేయర్సరిప్రంజెంచ్‌మెయిల్ బి.వి.ఎల్.నరసింహ్మా రావు, (మధు) ఫిమేల్ రిప్రంజెంటివ్ కె.ఎస్. మహాలక్ష్మీ లను క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా నూతన ప్రెసిడెంట్ సెక్రటరీలు డా.శివకుమార్, కొప్పన ప్రసాద్‌లు మాట్లాడుతూ గత 11సంవత్సరాలుగా వెనుకబడ్డ క్రికెట్ను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సహకారంతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.స్వరూప్, కె.బాపిరాజు, డి.వి.ఎన్.రాజు, దంటు భాస్కర్, పట్టాబి, ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న తాసిల్దార్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : గ్రామాల్లో రెవెన్యూ పరంగా విశేష సేవలు అందిస్తున్నందుకు గాను ఆత్రేయపురం తాసిల్దార్ టి.ఆర్. రాజేశ్వరరావు ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన శుక్రవారం అమలాపురంలో జరిగిన రెవెన్యూ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దారుని కూటమి నాయకులు ముదునూరి వెంకట్ రాజు, కూసంపూడి రామకృష్ణంరాజు, కరుటూరి నరసింహారావు, ముల్లపూడి భాస్కరరావు, జుజ్జవరపు హరిబాబు తదితరులు అభినందించారు.

# ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్



**గండేపల్లి, మేజర్ న్యూస్** : ఆదిత్య విశ్వవిద్యాలయంలో "ఏఐ టూల్స్ ఫర్ రీసెర్చ్ అండ్ ప్రాజెక్ట్ డెవలప్మెంట్ టెక్నిక్స్" అనే అంశంపై రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఉత్సాహంగా ప్రారంభమైంది అని ఆదిత్య విద్యాసంస్థల డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొదటిరోజున, బెంగుళూరు అలయన్స్ యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.సేంతామరైకన్నణ్, ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఉపాధ్యాయుల రీసెర్చ్ స్కిల్స్ పెంపొందించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాముఖ్యతను విపులంగా వివరిస్తూ ఏఐ ఆధారిత ఉపకరణాలపై, హాండ్స్–ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో. వైస్ ఛాన్సలర్స్ డా. ఆదిరెడ్డి రమేష్, డా. ఎస్. రమా శ్రీ, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, కో– ఆర్డినేటర్ డా. ఎ. శరవణన్ మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : సిపిఎం నాయకులు, అభ్యుదయ కవి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ స్వర్గీయ యాసలపు సూర్యారావు 13వ వర్ధంతి పురస్కరించుకుని, శుక్రవారం యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం నాయకులు సిరపురపు శ్రీనివాస్ అధ్యక్షతన రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.తాళ్ళూరి శేఖర్, చేనేత సొసైటి అధ్యక్షులు ముప్పన వీర్రాజు, కౌన్సిలర్ విజ్ఞపు రాజశేఖర్, ప్రముఖ వ్యాపారవేత్త సందక శ్రీను, చింతల సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, తదితరులు పాల్గొని ప్రసంగించారు.రోటరి క్లబ్‌నుండి చౌదరి, ఇషాక్, అనూష, వీరమణి, మహాలక్ష్మీ, సిపిఎం నాయకులు క్రాంతికుమార్, కేదారి నాగు, నీలపాల సూరిబాబు, గరగపాటి పెంటయ్యా, డి.వీర్రాజు,డి.కృష్ణ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి రాజేష్ కుమార్ రక్తదానం చేసిన వార్కి పౌష్టికాహారం అందజేశారు.

# పంతం జనరంజక పాలనకు ఏడాది










### నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే నానాజీ తనదైనశైలితో మార్క్..

### రాజకీయ వారసుడిగా సందీప్ ప్రజల కష్టాలు తీరస్తూ ముందుకు..

### జీ కన్వెన్షన్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్న జనసైనికులు...

**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** జనసేనపార్టీ అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ఆశీస్సులతో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులుగా జనసేన పార్టీ తరపున పోటీ చేసిన పంతం నానాజీ చరిత్రలో కనివిని ఎరగని రీతిలో 72 వేల40 ఓట్ల మెజారిటీతో ప్రజా ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొంది ఘన చరిత్రగల రికార్డును సృష్టించారు. అసెంబ్లీ సాక్షిగా పంతం నానాజీ అనే నేను కాకినాడ రూరల్ శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి ఏడాదైన శుభ సందర్భంగా ఈనెల 21 తేదీ అనగా నేడు కాకినాడ ఎన్ ఆఫ్ సెల్ రోడ్‌లో ఉన్న జి కన్వెన్షన్ హాల్ నందు జన సైనికులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది పాలనలో మౌలిక వసతులపై ఎమ్మెల్యే నానాజీ దృష్టి పెట్టి త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, సిమెంట్ రోడ్లు లాంటి వ్యవస్థలను మెరుగుపరిచారు. ఎమ్మెల్యే కష్టపడితే, అనునిత్యం ప్రజల కోసం తపన పడితే... గ్రామాల్లో సాధించే అభివృద్ధి ఏమిటో... అది ఎలా ఉంటుందో కళ్ళకు కట్టినట్లు పనిచేసే చూపించారుఎమ్మెల్యే పంతంనానాజీ.అధికారులతో సమన్వయంగా పనిచేసి ప్రజా సంక్షేమపాలనను అందించి అభివృద్ధి పదంలో నియోజక వర్గాన్ని పంతం నడిపించి ప్రజల మన్నలను అందుకున్నారు. జనసేన ఎమ్మెల్యే నానాజీ పనితీరుపై రూరల్ నియోజకవర్గం ప్రజలు హర్షధ్వనాలు వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ వారసుడిగా కుమారుడు సందీప్ సేవలను ప్రజలు వెయ్యి నోళ్ళ ప్రశంసలు అందిస్తున్నారు.

కష్టకాలంలో ప్రజలకు నేనున్నాననే భరోసా...వారికి అందుబాటులో ఉంటున్న తీరు సందీప్ పట్ల ప్రజల్లో గౌరవాన్నిపెంపొందిస్తున్నాయి. తండ్రికి తగ్గ తనయుడిగా సందీప్ దూసుకుపోతున్నాడు. ఏడాది పాలనలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు గ్రామాల్లో నిర్వహించి శభాష్ అనిపించుకున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే పంతం నానాజీ. నేడు పండగల జనసైనికులు ముందుకు సాగిపోతున్నారు.

# శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద భజన ఏకాహం

### – పాల్గొన్న భజన కళాకారుల సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 6 గంటల నుండి స్థిరవారం ఉదయం 6 గంటల వరకు శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భజన ఏకాహ కార్యక్రమం (24 గంటల పాటు),ఈ ఏకాహ కార్యక్రమం భజన సంఘం అధ్యక్షులు యడవిల్లి సూర్యచక్రం, కార్యదర్శి గడపా శివబాబు, జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు, వ్యవస్థాపకులు ఎలిశెట్టి కామరాజు, సంఘ ప్రచారకర్త కవి శేఖర్‌నీలం శ్రీనులు వారి భజన బృందం ఆధ్వర్యంలో ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనసేన పట్టణాధ్యక్షులు మరియు మాజీ కౌన్సిలర్ పొలమరశెట్టి సత్తిబాబు పర్యవేక్షణలో భజన ఏకాహ నిర్వహణతో పాటు పట్టణ అధ్యాత్మికవేత్త, యువ పారిశ్రామికవేత్త జిగిని రాజేష్ ఖన్నా సౌజన్యంతో భజన కళాకారులను మెమెంటో, అమ్మవారి చిత్రపటం, దుశ్శాలువలు, పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘంలో ఉన్న పలు భజన సమాజాల వారు పాల్గొన్నారు.

# యోగా సాధన కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలి

### –ఇకపై యోగాను అలవాటుగా మార్చుకోవాలి

### –సరస్వతి, గౌతమి ఘాట్ వద్ద వ్యవసాయ అనుబంధ, పర్యటక, ఆయుష్ శాఖల ఆధ్వర్యంలో యోగా సాధన



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఉదయం నగరం లోని వివిధ శాఖల ఆధ్వర్యంలో 14 చోట్ల యోగా సాధన కార్యక్రమంలో భాగంగా స్థానిక గౌతమీ ఘాట్ దగ్గరడాక్టర్స్ ఆధ్వర్యంలో యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గవర్నమెంట్ హోమియో పతి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కేవివిఎస్ సత్యకుమార్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 5 వేల 500 లకు పైగా ప్రాంతా లలో 8 లక్షల 51 వేల మంది కి పైగా ప్రజలు భాగస్వామ్యం చేయడం జరుగుతోందని ఆయన అన్నారు. మాసోత్సవ యోగ శిక్షణ కార్యక్రమం చివరి దశకి చేరుకున్నదని, ఇది ఇంతటితో ముగించకుండా ప్రతిరోజు యోగ సాధన చేయాలని ఆయన పేర్కొన్నారు. ఏపీ ఎమ్ ఐ పి పిడి ఏ దుర్గేష్ మాట్లాడుతూ, 21వ తేదీ విశాఖపట్నం నందు భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొను అంతర్జాతీయ యోగా దినోత్సవం లో శిక్షణ పొందిన వారందరూ విరివిరిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేస్తున్నట్లు తెలియ జేశారు. డాక్టర్లు సైతం నయం చేయలేని కొన్ని మొండి జబ్బులను యోగా సాధన వలన నయం చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు. యోగ సాధన క్రమం తప్పకుండా చేస్తూ ఉంటే శరీరంలో అనేక అద్భుతమైన మార్పులు వస్తాయని ఆయన అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈకార్యక్రమానికి నగర ప్రజలందరూ భాగస్వాములు కావటం ఎంతో సంతోషకరమని ఆయనఅన్నారు.శనివారంనిర్వహించబోయేకార్యక్రమంలో కూడాప్రతి ఒక్కరూ భాగస్వాము లు కావాలని , ప్రజల్లో స్ఫూర్తి కలిగిస్తోందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి పి.వెంకటాచలం, జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి ఏ దుర్గేష్,జిల్లావ్యవసాయఅధికారిఎస్ మాధవ రావు,గవర్నమెంట్‌హోమియోపతిమెడికల్‌కాలేజ్ సూపరింటెండెంట్ పివివిఎస్‌ఎన్ చౌదరి,మెడికల్ కాలేజీ విద్యార్థులు, ఆయుష్ మోడల్ అధికారులు, పర్యాటక, ఆయుష్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవ స్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి,శంకరశాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు,లోవ,శివతదితరులు పాల్గొన్నారు.

## ఈతకోట శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించుకున్న కరుటూరి



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతనే కొత్త సెంటర్ నందు కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయం 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన నరసింహారావుకు ఆలయ కమిటీ చైర్మన్ వెలుగొట్ల రామకృష్ణ కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి గోత్ర నామాలతో ఆలయ అర్చకులు ఖండవిల్లి నారాయణచార్యులు (నాని) ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలతోఅమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

## పరిపూర్ణ ఆరోగ్యానికి యోగాయే ప్రధమ మార్గం

### -ఎంపీడీవో రామకృష్ణారెడ్డి



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** యోగ సాధన ద్వారా శారీరకంగా, మానసికంగా శక్తి లభిస్తుందని తద్వారా పరిపూర్ణమైన ఆరోగ్యం సాధ్యమవుతుందని అనపర్తి ఎంపీడీవో రామకృష్ణారెడ్డి అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించు యోగా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం కేంద్ర ప్రాంతమైన అనపర్తి గ్రామంలో శనివారం ఉదయం 6 గంటలకు గ్రామపంచాయతీ నుండి దేవిచౌక్ వరకు భారీ స్థాయిలో యోగాకార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని యోగా కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, భవిష్యత్తులో ప్రతిరోజు ప్రజలందరూ యోగపై దృష్టిపెట్టి తమ పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.యోగా సాధనవలన శారీరక మరియు మానసిక ఆరోగ్యానికిఎన్నో ప్రయోజనాలను అందిస్తుందని, యోగ గురువు యొక్క సూచనలు చాలా ముఖ్యం అని, గురువుల సూచనలను ఖచ్చితంగాపాటించివారిబోధనలనుఅనుసరిస్తే ఆరోగ్య అభివృద్ధికి ఎంతో సహాయపడుతుందని గురువులు నేర్పేయోగాలో, శ్వాస నియంత్రణ, ధ్యానం మరియు నైతిక సూత్రాలు కూడా ఉంటాయని. ఇవన్నీ శారీరక మరియు మానసిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడతాయని అన్నారు.